




పెద్ద సినిమాకు పైరసీ కష్టాలు


# జర్నలిస్ట్ వార్త

TELTEL/2023/87607

అనుక్షణం ప్రజల పక్షం... తెలుగు దిన పత్రిక








సంపుటి - 1 సంచిక - 318 ఆదివారం 22 డిసెంబర్ 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts


### వంద శాతం రుణమాఫీ నిరూపిస్తే

# రాజకీయ సన్యాసం

## - ప్రభుత్వానికి కెటిఆర్ సవాల్



హైదరాబాద్ డిసెంబర్ 20 (జర్నలిస్ట్ వార్త): ఈ రాష్ట్రంలో ఏ ఒక్క ఊరిలోనైనా వంద శాతం రుణమాఫీ జరిగినట్టు నిరూపిస్తే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా వెంటనే ఇచ్చి రాజకీయ సన్యాసం తీసుకుంటానని అధికార పక్షానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సవాల్ చేశారు. అసెంబ్లీలో నేడు ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని రద్దు చేసి రైతుభరోసాపై స్వల్పకాలిక చర్చ నిర్వహించారు.. దీనిపై కేటీఆర్ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికలకు ముందు రుణాలు తెచ్చుకోండి అని ఇదే రేవంత్ రెడ్డి అన్నారన్నారు. డిసెంబర్ 9న రుణమాఫీపై మొదటి సంతకం పెడుతా అన్నారని,. ఏకకాలంలో ఒకటే పెన్ స్ట్రోక్‌తో రుణమాఫీ చేస్తా అని చెప్పారని వివరించారు.

మిగతా 2లో.

# అర్హులైన వారికే రైతుభరోసా



సంక్రాంతి తరవాత రైతుభరోసా అమలు

### రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### అర్హులైన భూమి ఉన్న వారికే రైతుభరోసా

### గతంలోల ఆగా రాళ్లూ రప్పలకు, రోడ్లకు ఇవ్వలేం

### బిఆర్ఎస్ హయాంలో 22,600కోట్లు అనర్హులకు చెల్లింపు

### అసెంబ్లీలో వెల్లడించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్ 20 (జర్నలిస్ట్ వార్త): రైతులకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. గతంలో మాదిరిగా కాకుండా అర్హులైన రైతులందరికీ భరోసా కల్పిస్తామని ప్రకటించారు. రైతు భరోసా అమలు విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు వద్దన్నారు. రైతు భరోసా అంశంపై అసెంబ్లీలో జరిగిన స్వల్పకాలిక చర్చలో ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతో ప్రేమ ఉందన్నారు. భూమి చుట్టూనే రైతు జీవితం, వారి కుటుంబాలు ఆధారపడి ఉన్నాయన్నారు. భూమినే నమ్ముకుని.. భూమినే అమ్మగా భావించి జీవనాధారం సాగిస్తున్నారన్నారు సీఎం రేవంత్ రెడ్డి. పెట్టుబడి సాయం కింద రైతును ఆదుకోవాలనే ఉద్దేశంతోనే రైతు భరోసా తెస్తున్నామన్నారు. గత ప్రభుత్వం.. బీఆర్ఎస్ పార్టీ హయాంలో... సాగులో లేని భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, రాళ్లు, రప్పలు, జాతీయ రహదారుల కింద పోయిన భూములు.. పరిశ్రమల్లోని భూములు ఇలాంటి వాటన్నింటికీ రైతు బంధు కింద.. అనర్హులకు కూడా డబ్బులు ఇచ్చారన్నారు.

మిగతా 2లో.

# నాపై తప్పుడు ప్రచారం

- థియేటర్ వద్ద రోడ్ షో చేయలేదు
- పూర్తిగా ప్రమాదవశాత్తు జరిగినఘటన
- పోలీసుల అనుమతితోనే వెళ్లా
- తొక్కిసలాటలో ఎవరి వైఫల్యమూ లేదు
- నా వ్యక్తిత్వ హననానికి పూనుకోవద్దు
- రాష్ట్ర ప్రభుత్వం, రాజకీయ నేతలపై నేను
- నిందలు వేయడం లేదు
- మీడియాసమావేశంలో అల్లు అర్జున్



2లో.

# మళ్లీ జీఎస్టీ బాదుడు..

- యూజ్డ్ కార్లపై జీఎస్టీ పెంపు!
- పాత కార్ల అమ్మకాలపై 18శాతం జీఎస్టీ బాదుడు
- పాప్‌కార్న్‌పై కొత్త పన్ను రేట్లు..!
- 1,500 వరకు ఉన్న దుస్తులపై 5% జీఎస్టీ
- 1,500 నుండి రూ.10,000 వరకు వస్త్రాలపై 18% జీఎస్టీ
- 10,000 కంటే ఎక్కువ విలువైన బట్టలపై 28% జీఎస్టీ
- షూస్, వాచీలపై పన్ను రేటు 28%కి పెంచాలని సిఫార్సు
- ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ పై 5%కి జీఎస్టీ తగ్గించె యోచన

2లో.



# జనవరి 1 నాటికి రైతు భరోసా విధివిధానాలు

### అందరి సూచనలు తీసుకున్న తర్వాతే ఈ నిర్ణయం ఏ ఒక్కరైతును తగ్గించేఆలోచన లేదు

### అసెంబ్లీలో వ్యవసాయ తుమ్మల నాగేశ్వర్ రావు



హైదరాబాద్,డిసెంబర్ 20 (జర్నలిస్ట్ వార్త):సంక్రాంతి నుంచి రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. జనవరి ఫస్ట్ నాటికి రైతుబంధు విధివిధానాలు రూపొందిస్తామని వివరించారు. పట్టాదారుల బ్యాంకు ఖాతాలను సేకరించి రైతుబంధు పోర్టల్‌ను అప్‌డేట్ చేస్తున్నామని తెలియజేశారు. రైతు భరోసా విధి విధానాలపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా శనివారం శాసనసభలో తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభు త్వం రైతుబంధు పథకం ప్రారంభించిందని, ధరణి పోర్టల్‌లో ఉన్న వివరాల ప్రకారం రైతుబంధు ఇచ్చారని, రైతుబంధు కింద ఇప్పటివరకు రూ.80,453 కోట్లు ఇచ్చిందని స్పష్టం చేశారు. భూమి ఉన్నవారు సాగు చేసినా, చేయకపోయినా రైతుబంధుకు అర్హులయ్యారని తుమ్మల మండిపడ్డారు.సిసిఎల్ఎ నుంచి అందిన భూవిస్తీర్ణంలో మార్పులు చేయడానికి అనుమతి లేదన్నారు. 202324లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.7625 కోట్లు చెల్లించిందన్నారు. 2018 నుంచి పంటల సర్వే వ్యవసాయ శాఖ బాధ్యతగా మారిందన్నారు. ఎఇఒలు యాప్‌లు సాయంతో పంటల నగదు సర్వే ప్రారంభించారన్నారు. తాము ఇచ్చిన నోట్‌లో రైతు భరోసాపై ఏమీ చెప్పలేదు. గత ప్రభుత్వంలో జరిగిన విధివిధానాలే సభ ముందు ఉంచామని, బిఆర్ఎస్ ఏది చెబితే అది అమలు చేయాలనే ఆలోచన వారికి ఉందన్నారు. ఏ పంటకు ఎంత ఇస్తామనేది ఇంకా నిర్ణయించలేదని, సభలో సభ్యుల సూచనల తర్వాతే నిర్ణయిస్తామని స్పష్టం చేశారు. పత్తి, చెరకుకు ఏం చేయాలనేది సభ్యులు చెబితే చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. రైతుబంధులో కోతలు విధిస్తామని తాము చెప్పలేదని, ప్రజలు, సభ్యుల అభిప్రాయం ప్రకారం విధివిధానాలు నిర్ణయిస్తాంమని వెల్లడించారు. 'రైతు భరోసా'లో ఒక్క రైతును కూడా తగ్గించే ఆలోచన లేదు: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయబోతోన్న 'రైతు భరోసా' పథకంలో భాగంగా ఏ ఒక్క రైతును తగ్గించే ఆలోచన తమకు లేదని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడించారు.

# పెండింగ్ సాదాబైనామాలకు త్వరలోనే మోక్షం




హైదరాబాద్,డిసెంబర్ 20 (జర్నలిస్ట్ వార్త): కొత్త చట్టానికి అసెంబ్లీ ఆమోదం తెలపడంతో పెండింగ్ సాదాబైనామాలకు త్వరలోనే మోక్షం కలుగనుంది. జూన్ 2, 2014 నాటికి తెల్లకాగితాలపై ఒప్పందాల (సాదాబైనామా) ద్వారా జరిగిన కొనుగోళ్లను క్రమబద్ధీకరించాలని ఆర్ఓఆర్ -2024 చట్టం సెక్షన్ 6(1) కింద ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆర్డీఓ స్థాయిలో విచారణ చేపట్టిన తర్వాత వాటిని క్రమబద్ధీకరణ చేయనున్నారు. ఎన్నో ఏళ్ల క్రితం సాదాబైనామా రూపంలో భూములు కొని అనుభవిస్తున్నా సరైన పత్రాలు లేకపోవటంతో రాష్ట్ర ప్రభుత్వం వారిని రైతులుగా గుర్తించడం లేదు.అయితే వీటిని క్రమబద్ధీకరించడం కోసం గత ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించినా వాటిని పరిష్కరించటంలో విఫలమైంది. తాజాగా ప్రస్తుత ప్రభుత్వం కొత్త ఆర్ఓఆర్ చట్టం ద్వారా సాదాబైనామాలకు భూ హక్కులు వర్తింపజేస్తామని వెల్లడించడంతో దరఖాస్తుదారుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. గత ప్రభుత్వమే సాదాబైనామాలను క్రమబద్ధీకరించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో జూన్ 2వ తేదీ 2014లో లిఖితపూర్వక ఒప్పందంతో భూములు కొన్న రైతుల దరఖాస్తులకు చట్టబద్ధత కల్పించి పాసుపుస్తకాలు జారీచేయాలని ప్రభుత్వం ఈ కొత్త చట్టంలో పేర్కొంది.

# వద్దని చెప్పినా వచ్చాడు

### పుష్పా-2 ఘటన ఎంతో కలిచివేసింది...

### అసెంబ్లీలో భావోద్వేగానికి గురైన సీఎం రేవంత్‌రెడ్డి

- పోలీసులు వద్దన్నా సంధ్య థియేటర్‌కొచ్చాడు
- హీరోను చూసేందుకు ఎగబడి తొక్కిసలాట
- మహిళ మృతి.. ఆమె కుమారుడు కోమాలోకి
- నటుణ్ణి అరెస్ట్ చేస్తే మాపై నిందారోపణలు
- అసెంబ్లీలో తెలంగాణ సీఎం రేవంత్ వ్యాఖ్యలు



హైదరాబాద్,డిసెంబర్ 20 (జర్నలిస్ట్ వార్త): కొన్నికొన్ని సంఘటనలు చూస్తే మనసు చలించిపోతుందని, అసలు సమాజం ఎటువైపు పోతుందని బాధేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి శనివారం జరిగిన అసెంబ్లీలో సమావేశంలో తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. అసెంబ్లీ సమావేశంలో భాగంగా పుష్పా-2 సినిమా బెన్‌ఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌లో జరిగిన ప్రస్తావన సందర్భంగా సీఎం మాట్లాడారు. పుష్పా-2కు సంబంధించి టిక్కెట ధరలు విషయంలో, బెన్‌ఫిట్ షోకు సంబంధించి ప్రభుత్వమే అనుమతి ఇచ్చిందని సీఎం గుర్తు చేశారు. కానీ బెన్‌ఫిట్ షోకు వస్తే జనం కిక్కిరిసి ఉంటారని, కనీసం జ్ఞానం లేకుండా లేకుండా, పోలీసులకు సరైన సమాచారం ఇవ్వకుండా థియేటర్‌కు రావడంతో ఒక మహిళ చనిపోవడంతోపాటు ఆమె కుమారుడు అపస్మార స్థితిలో ఉన్నాడని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరిగినా కనీసం చలనం కూడా లేకుండా అక్కడ ఉండి సినిమా చూస్తా అనడం దేనికి సంకేతమని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇంకా అక్కడే ఉంటే మరింత ప్రమాదం జరుగుతుందని సినీహీరో అల్లుఅర్జున్‌కు చెప్పిన పోలీసులు ఇప్పటికే ఒకరు చనిపోయారు, ఒకరి పరిస్థితి ప్రమాదకరంగా ఉందని చెప్పినా కూడా వెళ్లకుండా ఉండటంతో మీరు ఇక్కడే ఉంటే అరెస్టు చేయాల్సి వస్తుందని అనడంతో అప్పుడు వెళ్లిపోయారన్నారు. అది కూడా వెళ్లే సమయంలో ఓపెన్‌టాప్ జీపులో చేతులు బయటకు ఊపుతూ కనీసం ఎవరూ చనిపోయారు, ఎవరూ గాయాలు పాలయ్యారు అని చూడకుండా ఉండటం ఎంత వరకు సబబు అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి/డిసెంబర్ 21(జర్నలిస్ట్ వార్త): మండలంలోని కొండూరు గ్రామంలో ఎస్ డిఎఫ్ గ్రాంట్ నిధులతో మంజురైనా సీసీ రోడ్ల నిర్మాణ పనులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు.గ్రామాలు అభివృద్ధి చెందిన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు.సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణా రెడ్డి, నాయకులు కుందూరి రామిరెడ్డి,ఇల్లంద మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్రబోయిన వెంకటేశ్వర్లు, పాలకుర్తి ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణమాచార్యులు, జీనుగు రత్నాకర్ రెడ్డి, మహేందర్,గ్రామ పార్టీ అధ్యక్షులు గిరిగాని రాజు, మిల్కూరి దామోదర్ రెడ్డి, కర్ర యాకూబ్ రెడ్డి, పంతంగి యాకయ్య, రాయిని యాకయ్య, గిరిగాని వేణు, తాళ్లపల్లి నిశాంత్ రావు, పోల్నేని శ్రీధర్ రావు, దానబోయిన రాజు, గజ్జి రాజు,పట్నం సురేశ్,వేల్పుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టడి మెటీరియల్ పంపిణీ




రాయపర్తి/ డిసెంబర్ 21(జర్నలిస్ట్ వార్త):మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు లయన్స్ క్లబ్స్ ఆఫ్ వర్ధన్నపేట ఆధ్వర్యంలో శనివారం స్టడీ మెటీరియల్స్ అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బిల్లా సుభాష్ మాట్లాడుతూ విద్యార్థులు కష్ట పడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.తాము చదువుకున్న పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు వారికి తోచిన సహాయం చేయడంతో ఆనంద%శీ% తృప్తిని ఇస్తుందని అన్నారు.విద్యార్థులకు ఏమైనా అవసరం ఉన్నట్లయితే మా వంతు సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గారే కృష్ణమూర్తి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు రావులా అనిల్,అల్లాడి సతీష్,పాఠశాల ఉపాధ్యాయులు జి ప్రవీణ్ రెడ్డి,రోజా రాణి, సురేందర్ ,సంధ్యారాణి, స్వామి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప పటం పూజా




రాయపర్తి/డిసెంబర్ 21(జర్నలిస్ట్ వార్త):మండలంలోని జెతురాం తండా గ్రామ పంచాయతీ పరిధిలో ని రావుల తండా అయ్యప్ప స్వాములు శనివారం పటం పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.అనంతరం అయ్యప్ప స్వాములకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బి ఆర్ ఎస్ నేత పరుపాటీ శ్రీనివాస్ రెడ్డి మహా అన్నదాన కార్యక్రమానికి 15 వేల రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గాదె రవీందర్ రెడ్డి, నేతవత్ శ్రీధర్, గురు స్వామి నేతవత్ మన్సుర్, నేతవత్ దశ్రు, మాజీ ఉప సర్పంచ్ జాటోత్ అనిల్, స్వాములు నేతవత్ యాదయ్య, జాటోత్ బద్రు, తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానం రోజువారీ జీవితంలో ఒత్తిడిని తగ్గిస్తుంది





బోథ్/ డిసెంబర్ 21 (జర్నలిస్ట్ వార్త): స్థానిక వేదం పాఠశాలలో తొలి ధ్యాన దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు.మానసిక, శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ధ్యానం ఎంతో మేలు చేస్తుంది దీన్ని గుర్తించిన ఐక్యరాజ్యసమితి డిసెంబర్ 21 ని ప్రపంచ ధ్యాన దినోత్సవం గా ప్రకటించింది. ఈ మేరకు నేడు ధ్యాన దినోత్సవం పాఠశాలలో జరుపుకోవడం జరుగిందన్నారు. ఈ నేపథ్యంలో ధ్యానం రోజువారీ జీవితంలో ఒత్తిడిని తగ్గిస్తుందని ప్రధానోపాధ్యాయులు వివరించాగా విద్యార్థులు ధ్యానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పచ్చిపాలు సంతోష్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు .

# స్నేహితునికి పుట్టినరోజు వేడుకలు



తల్లాడ /డిసెంబర్ 21(జర్నలిస్ట్ వార్త):
తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన ఇస్నేపల్లి ప్రసాద్( యాకోబు),గత కొన్ని సంవత్సరాల క్రితం అనారోగ్య కారణంగా చనిపోవడం జరిగినది. మరణించిన తన స్నేహితునికి శనివారం పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్నేహితుడు దూరమైనప్పటికీ వాళ్లతో గడిపిన క్షణాలను గుర్తు చేసుకున్నారు. మరణించిన తరువాత కూడా పుట్టినరోజు వేడుకలు చేయటం అనేది చాలా గొప్ప విషయం,ఇది కేవలం వారి మధ్య ఉన్నటువంటి స్నేహబంధం, ఇంతటి గొప్ప స్నేహితుని కోల్పోయిన వీళ్ళందరూ పుట్టినరోజు వేడుకలు జరుపుకొని వారి స్నేహ బంధాన్ని గుర్తు చేసుకున్నారు, ఈ కార్యక్రమంలో సురేందర్,డీజే,కళ్యాణ్,రవి,నరేందర్, దేవదనం, తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి లో పెన్షనర్స్ డే వేడుకలు



రాయపర్తి/డిసెంబర్ 21(జర్నలిస్ట్ వార్త):
రాయపర్తి మండల కేంద్రంలో శనివారం పెన్షనర్స్ డే వేడుకలను పెన్షనర్ల సంఘం అధ్యక్షులు అబ్బోజు రామ్మోహన చారి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీపాద సోమయ్య,ఎల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షన్ రావడానికి కారణమైన డికార్న్ జస్టిస్ వైవిచంద్ర పెన్షన్ పొందే ప్రతి వ్యక్తి కృతజ్ఞతా పూర్వక%శీ%గా ఉండాలని చెప్పారు. వృద్ధాప్యంలో పెన్షన్ పొందడం ఒక హక్కు అని దాన్ని చట్టపరం చేయడానికి పైవాళ్లు కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో రావుల భాస్కర్ రావు,సోమలక్ష్మి, సోమక్క ఎండి ఉస్మాన్ పెద్దగోని ప్రేమలీల, లక్కం నరసయ్య, రాణమ్మ ఎండి రహీం తదితరులు పాల్గొన్నారు.

# నూతన సిఐ ని సన్మానించిన

## సోనాల మండల కాంగ్రెస్ నాయకులు

బోథ్/ డిసెంబర్ 21(జర్నలిస్ట్ వార్త):
ఇటీవలే బోథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్ రావు ని సోనాల మండల కాంగ్రెస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వారికి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సోనాల పట్టణ అధ్యక్షులు చెట్లపెల్లి అనిల్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, సీనియర్ నాయకులు గాజుల పోతన్న, విజయ్ భాస్కర్ రెడ్డి, కసిరే పోతన్న, రామయ్ రాము, తదితరులు పాల్గొన్నారు.

# వీర్ బాల్ దివస్ కార్యాచరణ సమావేశంలో పాల్గొన్న డాక్టర్ వన్నాల వెంకట రమణ



హైదారాబాద్/డిసెంబర్ 21,(జర్నలిస్ట్ వార్త):
వీర్ బాల్ దివస్ 2024 సందర్భంగా రాష్ట్ర బీజేపీ కార్యలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సమావేశమైనారు. డిసెంబర్ 26వ, తేదీన నిర్వహించే వీర్ బాల్ దివాస్ కార్యక్రమ కార్యాచరణపై నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు, వీర్ బాల్ దివాస్ కో కన్వీనర్ డాక్టర్ వన్నాల వెంకట రమణ పాల్గొన్నారు. ఏర్పాటు చేసిన సమావేశంలో వీర్ బాల్ దివాస్ కన్వీనర్ జయశ్రీ, మహిళా మోర్చా అధ్యక్షురాలు, కో కన్వీనర్ డాక్టర్ శిల్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అవమానించడం దేశద్రోహమే

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాక**



తల్లాడ/డిసెంబర్ 21(జర్నలిస్ట్ వార్త):
అంబేద్కర్ అవమానించడం దేశద్రోహమే నని తల్లాడా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాక అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మీద కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవమానించడం బిజెపి అహంకార ధోరణికి పరాకాష్ట అని పేర్కొన్నారు.ఇలాంటి వ్యాఖ్యలను దేశం మరిచిపోదు సహించదని,వెంటనే బేషరతుగా దేశ ప్రజలందరికీ అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఇది ప్రజాస్వామ్యానికి చీకటి రోజులని అభిప్రాయపడ్డారు.అంబేద్కర్ కీర్తి ప్రతిష్టలు కాపాడడం కోసం,ప్రజాసౌమ్య పరిరక్షణకై ఎంతదాకైనా పోరాడతామని అన్నారు.

# గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలు



వర్ధన్నపేట/డిసెంబర్ 21,(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని కాకతీయ పబ్లిక్ స్కూల్లో చైర్మెన్ గొడిశాల శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం మహాగణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం చైర్మెన్ గొడిశాల శ్రీనివాస్ మాట్లాడుతూ 1887 డిసెంబర్ 22న, తమిళనాడులోని ఉత్తర అర్కాట్ జిల్లా ఈరోడ్ లో ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన రామానుజన్ పన్నెండేళ్ల వయసులోనే గణితంలో అసాధారణ ప్రతిభ కనబరిచారని పాఠశాల విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ బృందం తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ల్యాబర్తి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

**- శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి నివాళులు**




వర్ధన్నపేట/డిసెంబర్ 21,(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకున్నారు. ప్రధానోపాధ్యాయులు, గణిత ఉపాధ్యాయులు బాల కిషన్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల గణిత పరికరాలు, గణిత సూత్రాల చార్ట్స్ ప్రదర్శించి, శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్ర విశేషాలపై వ్యాసరచన పోటీ, క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రథమ ద్వితీయ స్థానాల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులను ప్రశంసించి, బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేణు కుమార్, వెంకటస్వామి, మాధురి, నాగరాజు, శివకుమార్, ప్రభాకర్, భూక్య హరిలాల్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి సందర్శించిన స్టేట్ ఆడిట్ డిప్యూటీ డైరెక్టర్ సునయనా చౌహాన్



వరంగల్ బ్యూరో/ డిసెంబర్ 21,(జర్నలిస్ట్ వార్త):వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన భద్రకాళి దేవస్థానాన్ని డిప్యూటీ డైరెక్టర్, స్టేట్ ఆడిట్ సునయనా చౌహాన్ సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన డిప్యూటీ డైరెక్టర్ కి ఆలయ సహాయ కమీషనర్, ఈఓ శేషుభారతి, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ముందస్తుగా ఆదిశంకరాచార్యులను, వల్లభ గణపతిని దర్శించి, అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించి, అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి, తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఏ.ఓ రమేష్, సీనియర్ ఆడిటర్లు అశోక్, దుర్గా రావు తదితరులు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చాలి

**- సీఎం కప్ పోటీల్లో బహుమతులు సాధించాలి - జరిగిన పోటీల్లో విజేతలకు మెడల్స్, ప్రశంస పత్రాలు**
**- జిల్లాస్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**





వరంగల్ బ్యూరో,
డిసెంబర్ 21,(జర్నలిస్ట్ వార్త):
సిఎం కప్ 2024 రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచి బహుమతులు సాధించి, వరంగల్ జిల్లాకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పేర్కొన్నారు. శనివారం వరంగల్ ఓ సిటీ స్టేడియంలో జరిగిన సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచినవారికి కలెక్టర్ చేతుల మీదుగా మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సీఎం కప్ 2024 సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో విజేతలకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 7, 8 తేదీల్లో గ్రామ పంచాయతీ, 10 నుండి 12 తేదీల్లో మండల, మున్సిపల్ స్థాయిల్లో, 17 నుండి 21 వరకు జిల్లా స్థాయిలో క్రీడలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. 6000 మంది క్రీడాకారులు గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో 31 ఈవెంట్లలో పాల్గొని, జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొననున్నారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో జిల్లా స్థాయిలో వరంగల్ జిల్లా నుండి గెలుపొందిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లాకు అధిక బహుమతులు సాధించి, తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ నెల 27న, రాష్ట్ర స్థాయి ఖో ఖో వరంగల్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుండి ప్రపంచ స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో సీఎం కప్ నిర్వహిస్తున్నట్లు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఖో ఖో క్రీడలో పాల్గొనే క్రీడాకారుల ప్రదర్శనను ప్రతి సంవత్సరం అసెస్మెంట్ చేస్తారని, స్టాండర్డ్స్ కు తగ్గట్టుగా ప్రతిభ కనబరచి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. అనంతరం ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్, ఫుట్బాల్, హ్యాండ్ బాల్ నెట్, బాల్ బేస్ బాల్, బాస్కెట్బాల్ తదితర పోటీల్లో
జిల్లా స్థాయిలో మహిళా పురుషుల విభాగాలలో గెలుపొందిన క్రీడాకారులకు కలెక్టర్ బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

### క్రీడల్లో గెలుపు ఓటమి సహజం, క్రమశిక్షణ అంకిత భావంతో ప్రయత్నిస్తే ఏదైనా సాధ్యమే: అదనపు కలెక్టర్

క్రీడాకారులు నిర్వహిస్తున్న ఆట పోటీల్లో క్రమశిక్షణ, అంకిత భావం కలిగి ఉంటే క్రీడల్లో రాణిస్తారని అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. క్రమశిక్షణ అంకిత భావంతో ప్రయత్నించినప్పుడు ఏదైనా సాధ్యమేనని వివరించారు. క్రీడల్లో గెలుపు ఓటమి అనేవి సహజమేనని తెలిపారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులు అదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో రాణించాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి ఆకాంక్షించారు. ఓడిన క్రీడాకారులు నిరుత్సాహ పడకుండా మరోసారి క్రీడల్లో పాల్గొని సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి



సత్యవాణి, జిల్లా అధికారులు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ కైలాస్ యాదవ్, జిల్లా అధ్యక్షులు వెంకటరమణ, కార్యదర్శి ధనరాజ్ పుశు , పీఈటీలు, కోచ్ లు, క్రీడాకారులు, అథ్లెటిక్ జనరల్ సెక్రటరీ హరిలాల్, పలు పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, పి.ఈ.టీ.లు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# నల్లబెల్లి లో ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు







వర్ధన్నపేట/ డిసెంబర్ 21,(జర్నలిస్ట్ వార్త): క్రీస్తు చూపిన మార్గంలో మానవులంతా నడుచుకోవాలని బిషప్ డేనియల్ అన్నారు. శనివారం నల్లబెల్లిలో ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అధితిగా హాజరైన కాజిపేట ఏక్లేసియా మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు, బోధకులు దైవ జనులు బిషప్ డానియేల్ కళ్యాణపు ప్రసంగించారు. లోక కళ్యాణం కోసం యేసు ప్రభు కన్యక గర్భ మందు జన్మించడాన్ని వివరించారు. నల్లబెల్లి గ్రామంలో ఏక్లేసియా ప్రార్ధన మందిరములో పాస్టర్ సుమన్ ఆధ్వర్యంలో మినీ క్రిస్మస్ వేడుకలను చేపట్టారు. పాస్టర్ కొండేటి సుమన్ సంఘపెద్దలు అబ్రాహాము, ఎలియా, ప్రవిన్, కరుణాకర్, భాస్కర్, అనిల్, కొమురయ్య, యాకయ్య, విజయ, రాణి, కృష్ణవేణి, రజిత, స్వరూప, అన్న పూర్ణ, క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

# ఏకాగ్రతను అలవర్చుకోవాలి

**- ఇన్చార్జి ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్**




బోథ్/ డిసెంబర్ 21 (జర్నలిస్ట్ వార్త): ప్రతి ఒక్కరు ఏకాగ్రతను అలవర్చుకోవాలని దానికోసం యోగ, ధ్యానం చేయాలాని ఇన్చార్జి ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం ధ్యానం మెదడు ఆరోగ్యం, మొత్తం శ్రేయస్సును మెరుగుపరచడానికి ఉపయోగపడుతుంది.
మానసిక, శారీరక పద్ధతులను కలిగి ఉన్న అభ్యాసం అన్నారు. ఇది పురాతనమైనప్పటికీ, మెడిటేషన్ వల్ల మానసిక ప్రశాంతతతో పాటు ఒత్తిళ్లలు దూరమై, మనిషి ఆరోగ్యకరంగా ఉంటారని తెలిపారు. దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు యోగ ఆసనాలతో పాటు ధ్యానం (మిడిటేషన్) ఏకాగ్రతను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు పాఠశాల అధ్యాపకులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉషోదయ స్కూల్ లో గణిత దినోత్సవం



బోథ్/ డిసెంబర్ 21(జర్నలిస్ట్ వార్త): ఉషోదయ స్కూల్ లో సోనాలలో గణిత దినోత్సవం వేడుకలు శనివారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించుకొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుల గంగాధర్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ జీవించింది కొద్ది కాలమే అయిన సుమారు 3900 సిద్ధాంతాల ఫలితాలను కనుగొన్నారు. ముఖ్యంగా సమీకరణా లు, సుద్ధగణితం, గణిత విశ్లేషణ, సంఖ్యాశాస్త్రం,ఆనంతశ్రేణులు అవిరామ బిన్నాలు, ఇలా ఎన్నో గణిత విభాగాలలో విశేషమైన కృషి చేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో, విద్యార్థిని,విద్యార్థులు ఉపాధ్యాయినీ, ఉపాద్యాయులు, పాల్గొన్నారు.

# యువతకు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుంది

**- మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్**




బోథ్ /డిసెంబర్ 21(జర్నలిస్ట్ వార్త):
యువతకు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. శనివారం బోథ్ (సోనాల) మండలంలోని పార్డి - కె గ్రామంలో క్రికెట్ పోటీలను మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి అని, జాతీయ స్థాయిలో రాణించేలా ఎదగాలన్నారు. పార్డి - కె చుట్టూ పక్కల గ్రామాలలో కిడ్నీ సంబంధిత వ్యాధులు ఎక్కువగా ఉంటున్నాయని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకురాగ వైద్యులతో మాట్లాడి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయిస్తామన్నారు. నూతనంగా ఏర్పడిన మన సొనల మండలాన్ని అందరం కలసి అభివృద్ధి చేసుకుందామన్నారు. నూతన మండలంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకొని జిల్లాలోనే మన మండలాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుధామన్నారు. యువత గంజాయి, డ్రగ్స్, మద్యం వంటి వాటికి యువత దూరంగా ఉండాలన్నారు. మండల నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేజీబీవీ లో ప్రపంచ ధ్యాన దినోత్సవం.



బోథ్/ డిసెంబర్ 21(జర్నలిస్ట్ వార్త): బోథ్ మండల కేంద్రములో కేజీబీవీ బాలికలు పాఠశాలలో ప్రపంచాన దినోత్సవం శనివారం జరిగింది. ద్యానం మానసిక ఒత్తిడి దూరం చేయడం తో పాటు . విద్యార్థుల్లో మానసిక సంఘర్షణ దూరం చేసి ఏకాగ్రత పెంపొందేలా ద్యానం ఎంతో ఉపయోగపడుతుంది. ఆధ్యాత్మిక చింతనతో మనల్ని మనం మరింత ఉత్తేజితంగా ముందుకు వెళ్లే అవకాశం ఉంది అని అధ్యాపకులు విద్యార్థులకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

జర్నలిస్ట్ వార్త
TELTEL/2023/87607
అనుక్షణం ప్రజల పక్షం... తెలుగు దిన పత్రిక
ఆదివారం 22 డిసెంబర్ 2024

# ఒబామాకు నచ్చిన భారతీయ సినిమా





అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటాడు అన్న విషయం తెలిసిందే. అమెరికా అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన అనంతరం ప్రజలతో మమేకం అవ్వడానికి సోషల్ మీడియాలో గడుపుతుంటాడు. అయితే ఒబామా అప్పుడప్పుడు తన ఇష్టాలను నెటిజన్లతో పంచుకుంటాడు. ఈ క్రమంలోనే 2024 ఇయర్ ముగుస్తున్న నేపథ్యంలో తనకి ఈ ఏడాది నచ్చిన కొన్ని సినిమాలను ఎక్స్ వేదికగా పోస్ట్ చేశాడు. ఇందులో ఒక భారతీయ చిత్రం ఉండడం కూడా విశేషం. ఇంతకీ ఆ సినిమా పేరు. ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్. భారతీయ దర్శకురాలు పాయల్ కపాడియా దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్'. ముంబయి నర్సింగ్ హోమ్‌లో పనిచేసే కేరళకు చెందిన ఇద్దరు నర్సుల కథ ఆధారంగా వచ్చిన ఈ చిత్రం ఇప్పటికే పలు అంతర్జాతీయ అవార్డులను గెలుచుకున్న విషయం తెలిసిందే. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో సత్తాచాటిన ఈ చిత్రం రీసెంట్‌గా 82వ గోల్డెన్ గ్లోబ్స్ పురస్కారాలకు నామినేట్ అయ్యింది. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం చూసిన అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా సినిమాపై ప్రశంసలు కురిపించాడు. అంతేగాకుండా.. తనకు 2024లో నచ్చిన సినిమాలలో 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్' చిత్రం మొదటి స్థానంలో ఉంటుందని తెలిపాడు.

# చివరకు మిగిలేది అదే : అనన్యపాండే



'లైగర్'తో తెలుగు ప్రేక్షకులకు చేరువైన బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే.. కొత్త సంవత్సరానికి బాధ్యతగా స్వాగతం పలుకుతూ తన సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. 'ఈ ఏడాది చాలా ప్రేమను పొందాను. తనను ప్రేమించే చాలామంది వ్యక్తుల్ని కలుసుకున్నాను. రాబోవు ఏడాది ఈ ప్రేమ ఇలాగే కొనసాగాలి. ముఖ్యంగా నాతోపాటు అందరికీ మంచి ఆరోగ్యం చేకూరాలి. ఎందుకంటే చివరకు మిగిలేది అదే..' అంటూ కాస్తంత నిర్వేదం, ఇంకాస్త వైరాగ్యాన్ని తన పోస్ట్‌లో పొందుపరచింది అనన్య పాండే. ఇదిలావుంటే.. ఆదిత్యరాయ్ కపూర్‌తో విడిపోయిన ఈ అందాలభామ ప్రస్తుతం వాకర్ బ్లాంకో అనే వ్యక్తితో రిలేషన్‌లో ఉన్నట్టు బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. అనంత్ అంబానీ జంతు సంరక్షణ కేంద్రమైన 'వంతారా'లో వాకర్ బ్లాంకో కీలకమైన బాధ్యతను నిర్వహిస్తున్నారు. వారిద్దరి ఇన్‌స్టా పోస్టులు కూ డా ఈ పుకార్లకు బలాన్నిస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# పెద్ద సినిమాకు పైరసీ కష్టాలు




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప2 సినిమా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే రూ.1500 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రూ.2000 కోట్ల దిశగా దూసుకువెళుతుంది. అయితే ఈ క్రమంలోనే చిత్రయూనిట్‌కి భారీ షాక్ తగిలింది. ఈ సినిమా ప్రింట్ ఆన్‌లైన్‌లో లీక్ అయ్యింది. సైబర్ నేరగాళ్లు పుష్ప 2 ది రూల్ మొత్తం సినిమా ప్రింట్ రూపంలో ఆన్‌లైన్‌లో విడుదల చేశారు. దీంతో మూవీ ఈ విధంగా లీక్ కావడం వల్ల కలెక్షన్లపై దారుణంగా దెబ్బ పడే ఛాన్స్ ఉంది. మరోవైపు చిత్రయూనిట్ కూడా ఈ విషయంను సీరియస్‌గా తీసుకోవడమే కాకుండా.. సైబర్ వింగ్‌ను కలిసినట్లు తెలుస్తుంది. దీనిపై కంప్లయింట్ ఇవ్వడంతో పాటు సినిమాను ఆన్‌లైన్ నుంచి తొలగించేందుకు చర్యలు చేపడుతుంది.

# నేను సోలోగా వచ్చి నాలుగేళ్లు అవుతోంది..

**: రామ్‌చరణ్**



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. రామ్ చరణ శంకర్ దిల్ రాజు కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నేడు అమెరికాలోని టెక్సాస్‌లో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఫస్ట్ టైం ఒక ఇండియన్ సినిమాను అందులో ఒక తెలుగు సినిమాను ఇండియాలో కాకుండా వేరే దేశంలో నిర్వహిస్తున్నారు. అయితే ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో భాగంగా.. ఇప్పటికే నటుడు రామ్ చరణ్‌తో పాటు నిర్మాత దిల్ రాజు, దర్శకుడు శంకర్‌లు డల్లస్‌లో ల్యాండ్ అయ్యారు. రామ్ చరణ్ అమెరికాకు చేరుకోగానే మెగా అభిమానులు నుంచి ఆయనకు ఘన స్వాగతం లభించింది. అయితే ప్రీ రిలీజ్ వేడుకకు ముందు ప్రెస్ మీట్ నిర్వహించగా.. ఇందులో రామ్ చరణ్ మాట్లాడుతూ.. తన సినిమా సోలోగా వచ్చి నాలుగు ఏండ్లు అవుతుందని తెలిపాడు. "నేను సోలోగా వచ్చి నాలుగు ఏండ్లు అవుతుంది. చివరిగా నా బ్రదర్ తారక్‌తో కలిసి ఆర్ఆర్ఆర్ సినిమా చేశాను. ఇప్పుడు వస్తున్న గేమ్ ఛేంజర్ సినిమా కోసం చాలా కష్టపడ్డాం. ఈ సినిమాతో మిమ్మల్ని అస్సలు నిరాశపరచము. అది మనందరికీ అద్భుతమైన సంక్రాంతి అవుతుందంటూ" రామ్ చరణ్ చెప్పుకోచ్చాడు.

# న్యాయ పోరాటంలో అనుమప పరమేశ్వర్



మలయాళ అగ్ర నటుడు సురేశ్‌గోపి, అనుపమ పరమేశ్వరన్ ముఖ్య పాత్రల్లో రూపొందిన చిత్రం 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'(జె.ఎస్.కె). యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రానికి ప్రవీణ్ నారాయణన్ దర్శకుడు. జె.ఫణీంద్రకుమార్ నిర్మాత. ఉత్కంఠకు గురిచేసే కోర్ట్ డ్రామాగా ఈ సినిమా రూపొందిందని, జానకి అనే స్త్రీ తనకు జరిగిన అన్యాయాన్ని కోర్టు ద్వారా ఎలా ఎదుర్కొన్నది అనేదే ఈ సినిమా ప్రధాన ఇతివృత్తమని, కేసు వాదించే లాయర్‌గా సురేశ్‌గోపీ నటించారని, ఫిబ్రవరిలో సినిమాను విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. బైజు సందోష్, మాధవ్ సురేశ్‌గోపి, దివ్య పిళ్లయి, అస్కర్ అలీ తదితరులు ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: రెనదివ్, సంగీతం: గిరీష్ నారాయణన్, జిబ్రాన్, నిర్మాణం: కాస్మోస్ ఎంటైర్టైన్మెంట్స్.

# నేను చాలా రఫ్

**: ఐశ్వర్యశర్మ**



'మా నాన్న స్టేజ్ ఆర్టిస్ట్. ఆ ప్రభావం నాపై తెలియకుండానే పడింది. అందుకే కెరీర్ పరంగా వేరే ఆప్షనే పెట్టుకోలేదు. సెకండ్ ఇంటర్ అవ్వగానే జమ్ము నుంచి ముంబై వచ్చి యాక్టింగ్ కోర్స్‌లో చేరిపోయాను. కోర్స్ అవ్వగానే ఆడిషన్స్ ఇవ్వడం మొదలుపెట్టా. కొన్ని యాడ్స్‌లో నటించా. హీరోయిన్‌గా 'డ్రింకర్ సాయి' నా తొలి సినిమా' అని తెలిపింది ఐశ్వర్యశర్మ. 'డ్రింకర్ సాయి' సినిమా ద్వారా ఆమె కథానాయికగా పరిచయం అవుతున్నది. ధర్మ హీరోగా కిరణ్ తిరుమలశెట్టి దర్శకత్వంలో బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లో విలేకరులతో ముచ్చటించింది ఐశ్వర్యశర్మ . 'ఇది అద్భుతమైన ప్రేమకథ. ఇందులో నా పాత్ర పేరు బాగీ. మెడికల్ స్టూడెంట్‌ని. చాలా బలమైన పాత్ర. చూడ్డానికి ఇన్నోసెంట్‌గా కనిపిస్తా. కానీ రఫ్ అండ్ టఫ్‌గా ఉంటా. రెగ్యులర్ హీరోయిన్లకు భిన్నమైన పాత్ర అనమాట. ఛాలెంజ్‌గా తీసుకొని చేశా.' అని తెలిపింది ఐశ్వర్య శర్మ. డ్రింకర్ సాయిగా ధర్మ చాలా బాగా నటించారని, సాంకేతికంగా అన్ని విధాలుగా సినిమా బావుంటుందని, అర్జున్‌రెడ్డికీ డ్రింకర్‌సాయికీ పోలిక లేదని, అర్జున్ క్లాసీ డ్రింకర్ అయితే.. సాయి మ్యాసీ డ్రింకర్ అని చెప్పింది ఐశ్వర్యశర్మ.

# ఒక్క దెబ్బతో మూడు రికార్డులు



అందరి అంచనాలకి మించి కలెక్షన్స్ వేట సాగిస్తోన్న ఈ మూవీ మరో మైలురాయిని అందుకుంది. తెలుగు రాష్ట్రాలలో 200 కోట్ల షేర్ కలెక్షన్స్ అందుకున్న మూడో చిత్రంగా 'పుష్ప 2' నిలిచింది. అలాగే 300 కోట్ల గ్రాస్ దాటిన చిత్రంగా కూడా రికార్డ్ క్రియేట్ చేసింది. దీని కంటే ముందుగా 'ఆర్ఆర్ఆర్', 'బాహుబలి 2' మాత్రమే ఉన్నాయి.

ఇప్పటి వరకు తెలుగు సినిమా హిస్టరీలో మూడు వందల కోట్ల గ్రాస్ క్లబ్ లో సోలోగా చేరిన హీరోగా అల్లు అర్జున్ ప్రభాస్ తర్వాత రెండో స్థానంలో ఉన్నాడు. అంటే ఒక్క దెబ్బతో మూడు రికార్డులు బన్నీ క్రియేట్ చేసాడని చెప్పొచ్చు. అయితే తెలుగు రాష్ట్రాలలో ఈ మూవీ బ్రేక్ ఈవెన్ కలెక్షన్స్ అందుకోవడానికి ఇంకా 14 కోట్లకి పైగా షేర్ కలెక్ట్ చేయాల్సి ఉంటుంది.వీకెండ్, క్రిస్మస్ హాలిడేస్ లో కలెక్షన్స్ పెరిగిన కూడా ఈ టార్గెట్ ని ఎంత వరకు అందుకోగలదు అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. హిందీ బెల్ట్ లో అత్యధిక కలెక్షన్స్ రికార్డ్ ని ఇప్పటికే బ్రేక్ చేసిన ఈ మూవీ భారీ వసూళ్ల దిశగా దూసుకుపోతోంది. 'పుష్ప 2' మూవీ ఇంపాక్ట్ అల్లు అర్జున్ నెక్స్ట్ ప్రాజెక్ట్ పైన కచ్చితంగా ఉంటుందని చెప్పొచ్చు.అలాగే ఒకప్పుడు కమర్షియల్ సినిమా అని చిన్న చూపు చూసినవారే ఈ సినిమాకి వస్తోన్న కలెక్షన్స్ చూసిన తర్వాత ప్రశంసలు కురిపిస్తున్నారు. మార్కెట్ ని శాసించేవి ఈ కమర్షియల్ కథలే అని నిర్మాతలు కూడా నమ్మేలా ఈ చిత్రం చేసింది. భవిష్యత్తులో దర్శకులు కూడా బలమైన కథని కమర్షియల్ అంశాలు జోడించి తెరపై చూపించడానికి ఆసక్తి చూపించే ఛాన్స్ ఉంది.బాలీవుడ్ ఇండస్ట్రీ కూడా 'పుష్ప 2' తర్వాత కథలని తెరపై ఆవిష్కరించడంలో రూట్ మార్చుకునే ఛాన్స్ ఉందని ట్రేడ్ పండితులు అంటున్నారు. ఇప్పటికే 1000 కోట్ల కలెక్షన్స్ క్లబ్ లో చేరిపోయిన తెలుగు సినిమాలు నెక్స్ట్ 2000 కోట్ల పైన ఫోకస్ చేస్తారనే టాక్ నడుస్తోంది.